# Joint Press Release of the 12th meeting of the India-Australia Joint Working Group on Counter-Terrorism

December 17, 2020

## ఉగ్రవాద నిరోధంపై భారత్-ఆస్ట్రేలియా 12వ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం ఉమ్మడి పత్రికా ప్రకటన

డిసెంబర్ 17, 2020

ఉగ్రవాద నిరోధంపై భారత్-ఆస్ట్రేలియా జాయింట్ వర్కింగ్ గ్రూప్ 12వ సమావేశం 17 డిసెంబర్ 2020న వర్చువల్‌గా జరిగింది. ఇరు దేశాల మధ్య ప్రస్తుత ఉగ్రవాద నిరోధక సహకారంపై చర్చించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఉగ్రవాద నిరోధక జాయింట్ సెక్రటరీ శ్రీ మహావీర్ సింఘ్వి, ఆస్ట్రేలియా విదేశీ వ్యవహారాలు మరియు వాణిజ్య శాఖలోని అంతర్జాతీయ భద్రత, మానవతా సాయం మరియు దౌత్య గ్రూపు డిప్యూటీ సెక్రటరీ శ్రీ టోనీ షీహాన్ తమతమ నిపుణుల బృందాలకు సారథ్యం వహించారు.

రిపబ్లిక్ ఆఫ్ ఇండియా, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రులు శ్రీ మోదీ మరియు శ్రీ మోరిసన్‌ల మధ్య 4 జూన్ 2020న జరిగిన వర్చువల్ సదస్సులో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనకు అనుగుణంగా, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తమ మధ్య సమన్వయం అలాగే సహకారానికి కట్టుబడి ఉన్నామని ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి.

అన్ని రకాల ఉగ్రవాద కార్యకలాపాలు అలాగే చర్యలను భారత్ మరియు ఆస్ట్రేలియా తీవ్రంగా ఖండించాయి అలాగే ఉగ్రవాదాన్ని సమూలంగా, స్థిరమైన విధానం ద్వారా తుదముట్టించడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పాయి. సీమాంతర ఉగ్రవాదం కోసం ఉగ్రవాద మూకలను ఉపయోగించడాన్ని ఇరు పక్షాలు ఖండించాయి.

ఐక్య రాజ్యసమితి (యూఎన్) నిషేధించిన ఉగ్రవాద సంస్థల కారణంగా పొంచి ఉన్న ముప్పును ఇరు పక్షాలు సమీక్షించాయి అలాగే అన్ని ఉగ్రవాద నెట్వర్క్లపై సమిష్టి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పాయి. ఉగ్రవాదంపై పోరులో భాగంగా ఉగ్రవాదులు అలాగే సంస్థలపై నిషేధాన్ని విధించడంపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

ఏ దేశం కూడా తమ నియంత్రణలో ఉన్న భూభాగాన్ని ఉగ్రవాద దాడుల కోసం ఉపయోగించబడటం లేదని హామీ ఇవ్వడం, అలాగే అలాంటి దాడులకు పాల్పడే వారిపై వెనువెంటనే చట్టపరమైన చర్యలు తీసుకునేవిధంగా అన్ని దేశాలూ కూడా

అత్యవసర, స్థిరమైన, ధ్రువీకరించదగిన, కోలుకోలేని చర్యలను తక్షణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని భారత్ మరియు ఆస్ట్రేలియా ఉద్ఘాటించాయి. 26/11 ముంబై, పఠాన్‌కోట్ అలాగే పుల్వామా సహా భారత్‌లో జరిగిన ఉగ్రవాద దాడులను ఖండిస్తున్నట్లు ఆస్ట్రేలియా పునరుద్ఘాటించింది. అంతేకాకుండా ఉగ్రవాదంపై పోరులో భారత ప్రభుత్వం మరియు ప్రజలకు ఎళ్లవేళలా తమ మద్దతు ఉంటుందని మరోసారి స్పష్టం చేసింది.

తీవ్రవాదం అలాగే హింసాత్మక అతివాదాన్ని ఎదుర్కోవడం, ఉగ్రవాదానికి ఆర్థిక సాయం అందకుండా పోరాటం, ఉగ్రవాదం మరియు హింసాత్మక అతివాదం కోసం ఇంటర్నెట్‌ను ఉపయోగించకుండా నిరోధించడం సహా ఉగ్రవాదంపై పోరాటానికి సంబంధించి వివిధ రకాల మార్గాల్లో సహకారం, దర్యాప్తు సంస్థల మధ్య సహకారం, సమాచార మార్పిడి ఇంకా సామర్థ్య నిర్మాణాలపై భారత్ మరియు ఆస్ట్రేలియా తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో కోవిడ్-19 మహమ్మారి కారణంగా తలెత్తిన సవాళ్లను కూడా ఈ చర్చల్లో ప్రస్తావించారు.

ఉగ్రవాద నిరోధం విషయంలో ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత సన్నిహితంగా పనిచేసేందుకు తమ నిబద్ధతను ఇరు పక్షాలు వ్యక్తం చేశాయి అలాగే తమతమ సహచర దర్యాప్తు సంస్థల మధ్య మరింత సన్నిహిత సహాకారం, సమాచార మార్పిడిని విస్తృతం చేసేందుకు గల మార్గాల గురించి చర్చించాయి.

ఐక్య రాజ్యసమితి (యూఎన్), జీ-20, జీసీటీఎఫ్, ఏఆర్ఎఫ్, ఐఓఆర్ఏ మరియు ఎఫ్ఏటీఏ వంటి బహుళపక్ష వేదికలు, అదేవిధంగా ఆస్ట్రేలియా-భారత్-జపాన్-యూఎస్ సంప్రదింపుల్లో కూడా ఉగ్రవాద నిరోధక చర్యల విషయంలో సహకారం, అలాగే ఈ సహకారాన్ని మరింత పెంపొందిచుకోవడానికి గల మార్గాలపై ఇరు పక్షాలు చర్చలు జరిపాయి.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 17, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.